www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450






# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక :29 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 22 బుధవారం, ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 29 | Rangareddy | Editor : Yela.Purushotham | 22 Wednesday , APRIL 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# స్థలం మార్పిడిపై ఆగ్రహ జ్వాలలు




- **647 సర్వే నెంబర్ కు చెందిన భూమి ప్రభుత్వ భూమి కాదా అని మండిపాటు**
- **అధికార పార్టీ నాయకుల తీర్పుట్ల అనుమానాలు**
- **అక్రమార్కులకు వత్తాసు పలికి రాజకీయ భవిష్యత్తును కోల్పోవద్దని హెచ్చరికలు**
- **647 సర్వేనెంబర్ కు చెందిన భూమిలో హాస్టల్ నిర్మాణం చేపట్టాలి**
- **అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే సహించబోమంటూ స్థానికుల ఆగ్రహం**
- **కలెక్టర్ దృష్టి హాస్టల్ నిర్మాణానికి కృషి చేయాలని విజ్ఞప్తి**








**నగర నిజం న్యూస్ ) జవహర్ నగర్ తేదీ. 21. ఏప్రిల్** గ్రేటర్ జి హెచ్ ఎం సి జవహర్ నగర్ శిశు సంక్షేమం ఆధ్వర్యంలో నిర్మించే హాస్టల్ నిర్మాణం దినదినం వివాదాస్పదంగా మారుతుంది హాస్టల్ నిర్మాణం కోసం 647 సర్వేనెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమిని కేటాయించి ప్రభుత్వ సెలవు దినము ఆదివారం అయినప్పటికీ శ్రామిక మహిళా వసతి గృహం నిర్మాణం చేపట్టడమే ఏకైక లక్ష్యంగా అధికారులు స్వయంగా ఆదివారం ముగ్గు పోసి హాస్టల్ నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టిన అధికారులు నేటి వరకు పనులు చేపట్టకుండా స్థల మార్పిడి కోసం అధికారులు తహతహలాడుతున్న తీరు స్థానికుల్లో దుమారం రేపుతోంది 647 సర్వేనెంబర్ కు చెందిన స్థలం ప్రభుత్వ స్థలం కాదా...? ఈ స్థలం ప్రభుత్వ స్థలం కాకుండా ప్రైవేట్ స్థలం అయినచో ఈ స్థలంలో అధికారికంగా శ్రామిక మహిళా వసతి గృహం నిర్మాణం కోసం ఆదివారం స్వయంగా అధికారులు ముగ్గు పోసి ఈ స్థలం యజమానులను భయభ్రాంతులకు గురిచేసి అధికారులు విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారా...? లేక అధికారులు ఎలాంటి అధికార దుర్వినియోగానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి 647 సర్వేనెంబర్ కు చెందిన స్థలం పక్కా ప్రభుత్వ స్థలమే అని నిర్ధారించి హాస్టల్ నిర్మాణం కోసం ముగ్గు పోసి నిర్మాణానికి శ్రీకారం చుట్టిన యెడల హాస్టల్ నిర్మాణం విషయంలో జాప్యం ఎందుకు వహిస్తున్నారు...? లేక ప్రధాన రహదారికి పక్కన ఉన్న ఈ స్థలం సుమారు 12 కోట్ల నుండి 15 కోట్ల విలువచేసే విలువైన స్థలం కావడంతో ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమాయక ప్రజలకు ప్లాట్లుగా విక్రయిస్తూ కోట్లు దండుకోవడమే ఏకైక లక్ష్యంగా ఈ 647 సర్వేనెంబర్ కు చెందిన స్థలాన్ని కబ్జా చేసేందుకు చాపను పట్టేందుకు ఎరను దానగా వేసే చందంగా అక్రమార్కులు అధికారులను లోబర్చుకునేందుకు అక్రమ మార్గంలో తెరచాటుగా పెద్ద మొత్తంలో అందజేసే ముడుపులకు ముచ్చటపడి హాస్టల్ నిర్మాణం కోసం భూమి పూజ చేసి ముగ్గు పోసి నిర్మాణానికి అనుకూలంగా ఉన్న ఈ ప్రభుత్వ స్థలాన్ని వదిలిపెట్టి విలువైన ఈ స్థలాన్ని అక్రమార్కుల హస్తగతం చేసేందుకు అధికారులు నిశ్చయించుకొని వేరువేరు సర్వేనెంబర్లకు చెందిన స్థలాల్లో హాస్టల్ నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయాలు తీసుకుంటూ విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారా...? అనే విమర్శలు స్థానికుల నుండి వ్యక్తం అవుతున్నాయి

### పైరవీల కోసం అధికార పార్టీ నాయకులకు...? కోటి లంచం అనే వినికిడి నిజమేనా...?

అత్యంత సులువుగా 647 సర్వేనెంబర్ కు చెందిన ఈ ప్రభుత్వ భూమిని తమ కైవసం చేసుకున్నామని ఈ భూమి ఆక్రమణకు పాల్పడిన అక్రమార్కుల కలలు కల్లలయ్యాయి శ్రామిక మహిళా వసతి గృహ నిర్మాణం కోసం అక్రమార్కుల ఆక్రమణలో ఉన్న 647 సర్వేనెంబర్ కి చెందిన భూమిలో అధికారులు ముగ్గు పోసి పనులు ప్రారంభించడంతో ఎంతో విలువైన భూమి చేయి జారిపోతుందని భయాందోళనకు గురైన అక్రమార్కులు ఎలాగైనా ఈ ప్రభుత్వ భూమిని హస్తగతం చేసుకోవాలంటే అధికార పార్టీ నాయకుల పైరవీ ఎంతో అవసరమని భావించి హాస్టల్ నిర్మాణాన్ని మరోచోటికి బదిలీ చేయించేందుకు పైరవీ కోసం అధికార పార్టీ నాయకులకు ఒక కోటి రూపాయలు ఇచ్చేందుకు తెరచాటుగా ఒప్పందం చేసుకొని 55 లక్షల రూపాయలు ముందుగా అందజేసి ఈ ప్రభుత్వ భూమి అక్రమార్కుల హస్తగతం అయ్యాక మిగతా 45 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకోవడం జరిగిందని ఈ ఒప్పందం కారణంగానే 647 సర్వేనెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమిలో నిర్మించే శ్రామిక మహిళ వసతి గృహ నిర్మాణాన్ని 646 సర్వే నెంబరు గల స్థలంలో చేపట్టేందుకు అధికార పార్టీ రాష్ట్రస్థాయి నాయకుల ఒత్తిళ్లకు లోనై అధికారులు స్థలం మార్పిడి కోసం తహతహలాడుతున్నారని స్థానికుల పుకార్లు షికారు చేస్తున్నాయి

### అధికార పార్టీ నాయకులు అక్రమాలకు తావిస్తే రాజకీయ భవిష్యత్తు ఉండదని స్థానికుల హెచ్చరికలు

జవహర్ నగర్ అభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా ఎలాంటి లోపాయి కార ఒప్పందాలకు చోటు ఇవ్వకుండా ప్రధాన రహదారికి పక్కన ఉన్న 647 సర్వేనెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమిలో శ్రామిక మహిళ వసతి గృహం నిర్మాణం కోసం మేడ్చల్ శాసనసభ్యులు మాజీ మంత్రి మల్లారెడ్డి అధికార పార్టీ నాయకులు కృషి చేయాలని లేనియెడల రాజకీయ భవిష్యత్తును కోల్పోక తప్పదని పార్టీలకతీతంగా జవహర్ నగర్ నాయకులు నాయకీ మనులు ప్రజా సంఘాల నాయకులు విద్యావేత్తలు ఉద్యమకారులు స్థానికులు హెచ్చరిస్తున్నారు జవహర్ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దవలసిన పూర్తి బాధ్యత శాసనసభ్యులు మల్లారెడ్డి అధికార పార్టీ నాయకులు పై ఉందనే విషయాన్ని మరిచిపోవద్దని అభివృద్ధికి ఆటంకం కలిగించే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు సహించబోరని పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగి నన్నెవరూ చూడలేదు అన్నచందంగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని తెరచాటు లోపాయికార తప్పిదాలకు పాల్పడితే ప్రజలు గ్రహించబోరని అమాయకంగా ఆలోచించి రాజకీయ భవిష్యత్తును కోల్పోవద్దని స్థానికులు హితవు పలుకుతున్నారు

### హాస్టల్ నిర్మాణం పట్ల కలెక్టర్ దృష్టి సారించాలి శిశు సంక్షేమానికి కృషి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ప్రతిష్టాత్మకంగా ఆచితూచి అడుగులు వేస్తున్న ఈ తరుణంలో శిశు సంక్షేమం ఆధ్వర్యంలో శ్రామిక మహిళ వసతి గృహ నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని దర్జాగా కబ్జా చేస్తూ ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు దోబూచులాట ప్రదర్శిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు అధికారికంగా హాస్టల్ భవన నిర్మాణం కోసం ముగ్గు పోసి పనులు ప్రారంభించిన స్థలాన్ని మార్పిడి చేసి మరోచోట హాస్టల్ నిర్మాణాన్ని చేపడతామని రెవెన్యూ యంత్రాంగం ప్రదర్శిస్తున్న తీరు ప్రజా ఆగ్రహానికి గురిచేస్తోంది అధికారికంగా కేటాయించిన 647 సర్వే నెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమిలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ నిర్మాణాన్ని వేరే చోటికి తరలిస్తున్న విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు జరిపించి ఈ హాస్టల్ నిర్మాణం విషయంలో అధికారులు ఏమైనా రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు గురై... లేదా.. అధికారుల స్వలాభం కోసం హాస్టల్ నిర్మాణం తరలింపుకు పాల్పడినట్లు తేలిన ఎడల విధి నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడినందుకు రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ హాస్టల్ నిర్మాణం చేపడుతున్న 647 సర్వే నెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని హాస్టల్ నిర్మాణానికి ఎలాంటి ఆటంకం లేకుండా జరిపించి జవహర్ నగర్ అభివృద్ధికి కృషి చేయాలని జవహర్ నగర్ స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

# జేఈఈ మెయిన్ 2026లో అలెన్ హైదరాబాద్ సెంటర్ సత్తా

- **రిషి ప్రేమ్ నాథ్‌కు 8వ స్థానం, శాతం 100**



**హైదరాబాద్, ఏప్రిల్ 21 (నగరనిజం ప్రతినిధి):** జాతీయ పరీక్షా సంస్థ విడుదల చేసిన జేఈఈ మెయిన్ 2026 ఫలితాల్లో అలెన్ హైదరాబాద్ కేంద్రం మరోసారి తన ప్రతిభను ఘనంగా చాటుకుంది. ఈసారి రిషి ప్రేమ్ నాథ్ శాతం 100 సాధిస్తూ దేశవ్యాప్తంగా 8వ స్థానాన్ని కైవసం చేసుకొని ప్రత్యేక గుర్తింపు పొందాడు. ఈ విజయంపై అలెన్ దక్షిణ ప్రాంత బాధ్యులు మహేష్ యాదవ్ స్పందిస్తూ, "ఇది కేవలం ఒక ఫలితం కాదు, మా విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల నమ్మకం, ఉపాధ్యాయుల అంకిత భావం కలిసిన విజయం" అని పేర్కొన్నారు. దక్షిణ భారతంలోని అన్ని అలెన్ కేంద్రాల్లో రిషి అగ్రస్థానంలో నిలవడం విశేషమని తెలిపారు. ఇదే సమయంలో మరో విద్యార్థి సామవేదం రఘు కపిష్ అక్షిత్ శాతం 99.9976982తో దేశంలో 76వ స్థానాన్ని అందు కోగా, నియువ్ కొచేటా శాతం 99.9962271తో 104వ స్థానంలో నిలిచి తమ ప్రతిభను నిరూపించారు. కేంద్ర అధికారి సౌరవ్ తివారీ మాట్లాడుతూ, ఇంకా పూర్తి విశ్లేషణ కొనసాగుతోందని, మరిన్ని అగ్రస్థానాలు వెలువడే అవకాశం ఉందని తెలిపారు. "మా లక్ష్యం కేవలం ఫలితాలు కాదు, విద్యార్థులలో లోతైన అవగాహన పెంచ డం" అని ఆయన అన్నారు. తన విజయంపై రిషి ప్రేమ్ నాథ్ మాట్లా డుతూ, "శాతం 100తో 8వ స్థానం సాధించడం నా కల నిజమైన క్షణం. అలెన్‌లో లభించిన మార్గదర్శకత్వం, ఉపాధ్యాయుల నిరంతర సహకారం నాకు బలంగా నిలిచాయి" అని చెప్పాడు. దేశవ్యాప్తంగా కూడా అలెన్ విద్యార్థులు మెరుగైన ఫలితాలను నమోదు చేశారు. సంస్థ ప్రధాన అధికారి నితిన్ కుక్రేజా తెలిపిన వివరాల ప్రకారం, అలెన్‌కు చెందిన నలుగురు విద్యార్థులు తొలి పది స్థానాల్లో నిలిచారు. వీరిలో కబీర్ చిల్లర్ తొలి స్థానం, అర్నవ్ గౌతమ్ 5వ స్థానం, శుభమ్ కుమార్ 6వ స్థానం, రిషి ప్రేమ్ నాథ్ 8వ స్థానం సాధించారు. అలెన్ సంస్థ తమ ఫలితాలను పారదర్శకంగా ఉంచేందుకు అగ్రశ్రేణి పరిశీలనా సంస్థ ద్వారా ధృవీకరణ పొందింది. ఈ విజయాన్ని అలెన్ హైదరాబాద్ కేంద్రంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి ఉత్సాహంగా జరుపుకున్నారు. నగరానికి ఇది గర్వకారణంగా నిలిచింది.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య - బడిబాట కార్యక్రమం




**రాయికల్ ఏప్రిల్ 21 (నగర నిజం)** ప్రభుత్వ ఆదేశాల మేరకు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో నేడు అయోధ్య, కుమ్మరి పెల్లి, ఉప్పుమడుగు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విస్తృ తంగా అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరిం చడం జరిగింది. ఈ గ్రామాలలో ప్రాథమిక విద్య పూర్తి చేసిన విద్యార్థులను తప్పనిస రిగా బాలికల ఉన్నత పాఠశాల, రాయికల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను కోరడమైనది. బాలికల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా చర్యలు గురించి ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు మరి యు నాణ్యమైన విద్య గురించి వివరిం చారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు, నోటుబుక్కులు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం మాత్రమే కాకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుండి అల్పాహారం మరియు పాలను కూడా అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఆధునిక పద్ధతులతో బోధన అందిస్తున్నారని, డిజిటల్ తరగతు లు, స్మార్ట్ క్లాస్‌లు, విద్యార్థి కేంద్రిత బోధన విధానాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో వ్యక్తిగత అభివృద్ధి, నైపుణ్యాల పెంపుదలకు కృషి చేస్తున్నారని వివరించారు. గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించడంతో పాటు మండల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించడం ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను మరింత పెంచిందని తెలిపారు. ఇది ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత కోచింగ్, కెరీర్ మార్గదర్శనం, స్కాలర్‌షిప్ అవకాశాలు, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. బాలికల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ భద్రత, సౌకర్యాల పరంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ గౌడ్ మండలోజు రవీందర్ నాగరాజు శ్రీకాంత్ గౌడ్ పద్మజ వనిత తిరుమల అయోధ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు శైలజ వనమాల ప్రవళిక విట్టల్ ఉప్పు మడుగు ప్రధానోపాధ్యాయులు నరసయ్య ఉపాధ్యాయులు స్వరూప శిరీష రాజేశం లావణ్య కుమ్మరి పెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పొగాకు, గుట్కాలతోనే క్యాన్సర్ ముప్పు.. ముందస్తు గుర్తింపుతోనే పూర్తి నివారణ!





- **ఘనపూర్ మెడిసిటీలో ఘనంగా ముగిసిన 'హెడ్ అండ్ నెక్ క్యాన్సర్' అవగాహన వారోత్సవాలు**

**మేడ్చల్, ఏప్రిల్ 21 (నగర నిజం):**పొగాకు, గుట్కా, మాదక ద్రవ్యాల వినియోగంతోనే క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉందని, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే సరైన వైద్య చికిత్సతో పూర్తిగా నివారించవచ్చని వైద్య నిపుణులు స్పష్టం చేశారు. ఘనపూర్ లోని మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఈఎన్టీ (జుచీ) విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన 'హెడ్ అండ్ నెక్ క్యాన్సర్' ప్రత్యేక అవగాహన వారోత్సవాలు కళాశాల ఆడిటోరియంలో ఘనంగా ముగిశాయి.

**యువత వ్యసనాలకు దూరం కావాలి: ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ (మిమ్స్ ప్రెసిడెంట్)**

ఈ ముగింపు కార్యక్రమానికి మిమ్స ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ హాజరై మాట్లాడారు. నేటి యువత పొగాకు, గుట్కా, మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి వాడకాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజమే దేశ పురోగతికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రాణాంతక క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వారం పాటు ప్రత్యేక కార్యక్రమాలు, ఉచిత పరీక్షలు చేపట్టిన ఈఎన్టీ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

**తెలుగు రాష్ట్రాల్లో రెండవ స్థానంలో నోరు, గొంతు క్యాన్సర్లు: డాక్టర్ పి. అచ్యుత్ (ముఖ్య అతిథి)**

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హెడ్ అండ్ నెక్, ఈఎన్టీ సర్జన్ డాక్టర్ పి. అచ్యుత్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వస్తున్న క్యాన్సర్ కేసుల్లో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో నోరు, గొంతుకు సంబంధించిన క్యాన్సర్లు రెండవ స్థానంలో ఉన్నాయని వివరించారు. పొగాకు ఉత్పత్తులను విరివిగా వినియోగించడమే ఇందుకు ప్రధాన కారణమని స్పష్టం చేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండటం ద్వారా క్యాన్సర్ మహమ్మారి బారిన పడకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఒకవేళ దురదృష్టవశాత్తు క్యాన్సర్ సోకినా.. ముందస్తుగా గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని, దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఇతర వైద్య నిపుణులు మాట్లాడుతూ.. పొగాకు, గుట్కా వాడకంతో పాటు సరైన నోటి పరిశుభ్రత పాటించకపోవడం కూడా క్యాన్సర్ కారకాల్లో ఒకటని వివరించారు.

**ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు:**

వారం రోజుల పాటు నిర్వహించిన ఈ వారోత్సవాల్లో ప్రజలకు ఉచిత పరీక్షలతో పాటు, వైద్య విద్యార్థులకు షార్ట్ ఫిల్మ్స్, స్కిట్స్, రంగోళి, పోస్టర్ ప్రదర్శన వంటి పలు పోటీలు నిర్వహించారు. ముగింపు సభలో విద్యార్థులు క్యాన్సర్ అవగాహనపై రూపొందించిన పలు లఘు చిత్రాలను ప్రదర్శించారు. అలాగే ఈఎన్టీ పీజీ విద్యార్థులు పొగాకు, మద్యం సేవిస్తే వచ్చే అనర్థాలపై ప్రదర్శించిన స్కిట్ అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మిమ్స ప్రిన్సిపాల్ డాక్టర్ దేవేంద్ర సింగ్ నేగి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలేంద్ర, మెడిసిటీ హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సి. గీత, ఈఎన్టీ విభాగాధిపతి డాక్టర్ అంజనీ కుమారి, వైద్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ నుంచి 8 కొత్త రైళ్లు

- **ప్రకటించిన రైల్వేశాఖ**
- **హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**
- **ప్రధాని, రైల్వే మంత్రికి ధన్యవాదములు**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 21 (నగరనిజం న్యూస్):** రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం భాగ్యనగరంలోని వివిధ స్టేషన్ల నుంచి 8 కొత్తరైళ్లను ప్రకటించింది. కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో వచ్చిన ఈ కొత్తరైళ్లు వీక్లీ ట్రైన్స్‌గా ప్రయాణికులకు సేవలందిచనున్నాయి. హైదరాబాద్ నుంచి తిరుపతి, తిరుచానూరు (ఆంధ్రప్రదేశ్), శ్రీ గంగానగర్, జైపూర్ (రాజస్థాన్), భువనేశ్వర్ (ఒడిశా)లకు రెగ్యులర్ ట్రైన్స్ నడపాలని డిమాండ్లు వచ్చిన నేపథ్యంలో.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు ఈ విషయంపై రైల్వేమంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారితో చర్చించారు. ఈ నేపథ్యంలో.. హైదరాబాద్ నగరంలోని కాచిగూడ, చర్లపల్లి, హైదరాబాద్ (నాంపల్లి) స్టేషన్ల నుంచి పైనపేర్కొన్న ప్రాంతాలకు కొత్త రైళ్లను నడపాలని రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి, తిరుచానూరు వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకోసం 5 రైళ్లు కొత్తగా అందుబాటులోకి రానున్నాయి. దీంతోపాటుగా భువనేశ్వర్, జైపూర్, శ్రీగంగానగర్ వంటి సుదూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు లబ్ధి చేకూరనుంది. ఈ నిర్ణయం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి, రైల్వేమంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారికి కేంద్రమంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ధన్యవాదములు తెలియజేశారు.



**కొత్త సర్వీసులు బయలుదేరే సమయం, వారం, గమ్యస్థానం:**

17607/17608 నెంబరుతో కాచిగూడ నుంచి ప్రతి గురువారం రాత్రి 9.30కు తిరుచానూరు (ఆంధ్రప్రదేశ్) వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ 15 మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.17601/17602 నెంబరుతో కాచిగూడ నుంచి ప్రతి శనివారం రాత్రి 10 గంటలకు శ్రీ గంగానగర్ (రాజస్థాన్) వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ 14 జూలై, 2026 నుంచి ప్రారంభం కానుంది.17047/17048 నెంబరుతో చర్లపల్లి నుంచి ప్రతి బుధవారం సాయంత్రం 6.55 గంటలకు తిరుచానూరు వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ 7 మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.17441/17442 నెంబరుతో చర్లపల్లి నుంచి ప్రతి బుధవారం రాత్రి 9.20 గంటలకు తిరుపతి వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ 14 మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.17443/17444 నెంబరుతో చర్లపల్లి నుంచి ప్రతి శుక్రవారం సాయంత్రం 4.20 గంటలకు తిరుపతి వెళ్లే.. వీక్లీ స్పెషల్ ట్రైన్ 15మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.17059/17060 నెంబరుతో ప్రతి ఆదివారం రాత్రి 9.15 గంటలకు చర్లపల్లి నుంచి తిరుచానూరు వెళ్లే.. వీక్లీ స్పెషల్ ట్రైన్ 11 మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.17067/17068 నెంబరుతో ప్రతి సోమవారం సాయంత్రం 6.10 నిమిషాలకు చర్లపల్లి నుంచి భువనేశ్వర్ (ఒడిశా) వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్.. 5 మే, 2026 నుంచి ప్రారంభం కానుంది. 17079/17080 నెంబరుతో ప్రతి శుక్రవారం రాత్రి 7.50 గంటలకు నాంపల్లి నుంచి జైపూర్ (రాజస్థాన్) వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ కూడా త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ రైలు ప్రారంభ తేదీని దక్షిణ మధ్య రైల్వే త్వరలోనే ప్రకటించనుంది.



**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సోదరుడి కుమారుడు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఉద్యమకారుడు కర్నె అరవింద్ యొక్క దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి ఘన నివాళులర్పించిన రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి.**

**ఇబ్రహీంపట్నం / నగరనిజం**

## ఎంబిబిఎస్‌లో స్టేట్ రెండవ ర్యాంక్ సంపాదించడం అభినందనీయం రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి చంద్రశేఖర్ రెడ్డి

**మొయినాబాద్, ఏప్రిల్ 21 (నగర నిజం):** సామాన్య రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన చంద్రశేఖర్ రెడ్డి దేశ సేవకై ఆర్మీలో చేరి సుబేదార్‌గా రిటైర్మెంట్ అయిన మహబూబ్నగర్ జిల్లా వాసి చంద్రశేఖర్ రెడ్డి తన కూతురు తెలంగాణ రాష్ట్ర రెండవ టాపర్గా నిలిచి భాస్కర మెడికల్ కళాశాల కళాశాలలో ఎంబీబీఎస్ 2025 సంవత్సరం టాపర్గా నిలిచి విజయం సాధించారు చంద్రశేఖర్ కూతురు ఐశ్వర్య తండ్రి సంతోషానికి అవధులు లేకుండా నింపారు ఆమె చిన్నప్పటి నుంచి విద్యాభ్యాసంలో రాణిస్తూ అన్ని తరగతుల్లో టాపర్గా నిలుస్తూ ఉన్నత ఎంబీబీఎస్ వైద్య విద్యలో



తెలంగాణ రాష్ట్రంలోని రెండో టాపర్గా నిలిచారు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని భాస్కర మెడికల్ కళాశాలలో 2020లో ఎంబిబిఎస్ లో చేరిన ఆమె 2025 సంవత్సరం టాపర్గా విజయం సాధించి బెస్ట్ స్టూడెంట్‌గా గోల్డ్ మెడల్ సాధించడంతో తల్లిదండ్రులు అధ్యాపకులు ఆమెను ఎంతో సన్మానించారు ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన కూతురు ఐశ్వర్య మంచి ఉన్నత స్థాపన సాధించినందుకు ఎంతో గౌరవంగా ఉందని పేర్కొన్నారు భాస్కర మెడికల్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ఐశ్వర్యను సన్మానించారు.

## ఏసిబి వలలో చిక్కిన నారాయణపేట ఆర్డీవో రాంచందర్ నాయక్

**నారాయణపేట ఏప్రిల్ 21: (నగరనిజం న్యూస్):** నారాయణపేట రెవెన్యూ డివిజన్, జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ వలలో చిక్కుకున్నారు.మంగళవారం నారాయణపేట రెవెన్యూ డివిజన్ మరియు జిల్లా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అయిన ఏఓ పత్లవత్ రామచందర్, ఫిర్యాది అతని నలుగురు స్నేహితుల జనన ధృవీకరణ పత్రాల ఆలస్య నమోదుకు సంబంధించిన ఫైలు ఆమోదం కోసం ఫిర్యాది నుండి రూ.25 మేలు డిమాండ్ చేసి, స్వీకరిస్తుం డగా మహబూబ్‌నగర్ రేంజ్ యూనిట్ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఏఓ సూచన మేరకు అతని స్వాధీనంలో ఉన్న లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఏఓ అక్రమ ప్రయోజనం పొందడానికి తన విధిని సక్రమంగా నిజాయితీ లేకుండా నిర్వర్తించాడనీ గుర్తించారు. అందువల్ల, ఏఓను అరెస్టు చేసి, హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల ఎస్పిఈ, ఏసీబీ కేసుల మొదటి అదనపు ప్రత్యేక న్యాయ మూర్తి కోర్టు ముందు హాజరుపరచడం జరుగుతోందనీ తెలిపారు.కేసు విచారణలో ఉందనీ తెలిపారు.ఏదైనా ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేసిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవ డానికి ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ అయిన 1064ను సంప్రదించవలసిందిగా కోరడమైనది. ఏసీబీ తెలంగాణను వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ (తెలంగాణ ఏసీబీ), మాజీ/పూర్వపు ట్విట్టర్ (ఏతెలంగాణ ఏసీబీ) వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కూడా సంప్రదించవచ్చు అనితెలిపారు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి, అన్ని ప్రభుత్వ కార్యాలయా లలో, ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ఏసీబీ క్యూఆర్ కోడ్ ప్రదర్శించబడు తుందన్నారు. బాధితుడు/ఫిర్యాదుదారుడి పేరువివ రాలు గోప్యంగా ఉంచబడతా యనీ తెలిపారు.



## విద్యుత్ ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

- **మద్దెల శ్రీకాంత్**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 ( నగరనిజం ) :** ఇబ్రహీంపట్నం మండలం తుర్కగూడ గ్రామంలో విద్యుత్ ఓల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆ గ్రామ వార్డు సభ్యులు మద్దెల శ్రీకాంత్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... గ్రామంలో విద్యుత్ ఓల్టేజ్ సమస్య వల్ల ప్రజలంతా చాలా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. గత నాలుగు నెలలుగా విద్యుత్ అధికారులకు తెలియజేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం విద్యుత్ అధికారులు స్పందించడం లేదన్నారు. ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా వారి నుంచి స్పందన కరువైందన్నారు. ఓల్టేజ్ సమస్య వల్ల టీవీలు, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, ఫ్యాన్లు, తదితర పరికరాలు పాడైపోతున్నాయని ఆయన వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి గ్రామంలో విద్యుత్ ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు గ్రామస్థులతో కలిసి ధర్నాకు పూనుకుంటామని ఆయన తెలిపారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.



## కర్నె అరవింద్ చిత్రపటానికి ఉద్యమకారుల ఘన నివాళి



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 ( నగరనిజం ) :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు కర్నె అరవింద్ అకాల మరణం ఎంతో బాధాకరమని తెలంగాణ ఉద్యమకారులు అన్నారు. మంగళవారం ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని బొంగులూరు సమీపంలోని వైఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్నె అరవింద్ యొక్క దశదిన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు హాజరై ఆయన యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కర్నె అరవింద్ మృతి తమ హృదయాలను కనచివేసిందన్నారు. కర్నె అరవింద్ లాంటి నిబద్ధత గల నాయకుడిని కోల్పోవడం నిజంగా బాధాకరం అన్నారు. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులను ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెనిగే విష్ణువర్ధన్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు బుట్టి మహేందర్, బలరాం, రాజునాయక్, గోపాల్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద షాపూర్‌లో ఘనంగా దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు





- పార్టీ నేతలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్న సత్యనారాయణ గౌడ్
- మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీరటి రాజ ముదిరాజ్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 21 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం రాత్రి పెద్ద షాపూర్ లోని తన నివాస వద్ద పార్టీ నేతలు, అభిమానుల సమక్షంలో సత్యనారాయణ గౌడ్ ఆడంబరంగా తన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మొదట ఆయన పెద్ద షాపూర్ లోని శ్రీ శివ రామాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీస్సులు తీసుకున్న పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్, ప్రస్తుత సిట్టింగ్ సర్పంచ్ సునీత గౌడ్ భర్త దేవులపల్లి సత్యనారాయణ గౌడ్.... సోమవారం రాత్రి పార్టీ నేతలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పార్టీ సీనియర్ నేత నీరటి రాజు ముదిరాజ్,ఉప సర్పంచ్ నందు ముదిరాజ్, జూకల్ గులాబీ పార్టీ నేత సర్పంచ్ తనయుడు రాళ్ల బండి ప్రసాద్ గౌడ్,అలీ కోల్ తండా సర్పంచ్ రవీందర్, షాపూర్ తండా సర్పంచ్ రవీందర్ నాయక్, మదనపల్లి కొత్త తండా సర్పంచ్ గోపాల్ నాయక్, పెద్ద షాపూర్ గ్రామ పంచాయతీ సభ్యులు జిల్లా అంబిక శ్రీనివాస్, కృష్ణవేణి కిషోర్ గౌడ్, కేశంపేట నవీన్, కొమ్మ గళ్ళ ఆనంద్, చంద్రకాంత్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా శంషాబాద్ మండల్ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ గౌస్ పాషా, స్థానిక నేతలు ఎర్ర వెంకటేష్, నాగం గిరి, డి శివ, మోహన్ సాయి, రమేష్, సతీష్, సాయి, బి. సతీష్, సిద్ధప్ప, వీరు, రామ్మోహన్, శ్రీశైలం యాదవ్, కళ్యాణ్, కుక్కల నరసింహ, బొద్దం కపిల్ దేవ్, జిల్లా జగదీష్ ముదిరాజ్, జిల్లా విశాల్ ముదిరాజ్,ఎలుగని శ్రీధర్ గౌడ్, ఎలుగని ఉదయ్ గౌడ్, ఎలుగని రంజిత్ గౌడ్, బొౢరా శేఖర్, బొద్దం శ్రీశైలం యాదవ్,ఉమామహేశ్వర్ తదితర నేతలు సైతం దేవులపల్లి సత్యనారాయణ గౌడ్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పు అభినందనలు తెలిపారు.



## ప్రభుత్వ భూములను కాపాడండి : బీజేపీ



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 ( నగరనిజం ) :** జీహెచ్ఎంసీ 53,56 డివిజన్ పరిధిలోని తుర్కయంజాల్ మునిసిపాలిటీ రెవెన్యూ పరిధిలోని వివిధ గ్రామాల్లో అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడాలని మంగళవారం బీజేపీ 53, 56వ డివిజన్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్మెట్ మండల తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా కబ్జాలకు గురవుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. భూకబ్జాదారులు ప్రభుత్వ భూములను కొల్లగొట్టె ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జాలకు గురైన భూములను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త రాంరెడ్డి, రమేష్, అర్జున్ గౌడ్, సురేష్, రవీందర్ రెడ్డి, కృష్ణ, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు వేసారు నీరు మరిచారు



**మహేశ్వరం ఎప్రిల్ 21 ,(నగరనిజం)** :గ్రామంలో ఇటీవల వేసిన సీసీ రోడ్డు నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మహేశ్వరం మండల కేంద్రంలోని పదవ వార్డులో నాలుగు రోజుల క్రితం మాత్రమే నిర్మాణం పూర్తి చేసిన ఈ రోడ్డుకు సరైన విధంగా నీరు పట్టించకపోవడంతో ఇప్పటికే పగుళ్లు ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి., సీసీ రోడ్డుకు నిరంతరం నీరు పట్టించడం చాలా అవసరం. అయితే సంబంధిత కాంట్రాక్టర్ లేదా అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహించారని వారు ఆరోపిస్తున్నారు. ఫలితంగా కొత్త రోడ్డు పాడవుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎండలు విపరీతంగా కొడుతుండ డంతో వేసవి తాపానికి కొత్తగా వేసిన రోడ్డు పాడవకుండా చూడాలని. స్థానికులు కోరుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు తగిన రీతిలో నీరు పట్టించి రోడ్డు నాణ్యతను కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## తెలంగాణలో పారదర్శక జనగననే లక్ష్యంగా పటిష్ట చర్యలు తెలంగాణ

- తెలంగాణలో జనాభా లెక్కల ప్రక్రియపై చురుకుగా పర్యవేక్షణ
- రాష్ట్ర సెన్సస్ (జనగణన) డైరెక్టర్ భారతి హోళికేరి

మెదక్ బ్యూరో : నగర నిజం : తేదీ 21-4-2026 మెదక్ జిల్లా లచేగుంట మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో జరుగుతున్న ఎన్యుమరేటర్లకు ,సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా



సింగ్ తో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జనగణన డైరెక్టర్ భారతి హోళీ కేరి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన మొదటి విడత మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి



చేసామన్నారు. ఎన్యుమరేటర్లు ,సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలోకి వెళ్లి 33 రకాల ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాలని తెలిపారు. పకడ్బందీగా జన గణన చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్, అధికారులు పాల్గొన్నారు.

# నత్త నడకన సాగుతున్న రోడ్డు విస్తరణ.... రోడ్లపై పారుతున్న డ్రైనేజీ

- శంషాబాద్ - రాళ్ళగూడ రోడ్డు విస్తరణ పనుల ఆలస్యంతో వాహనదారుల అవస్థలు
- దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థ
- డ్రైనేజీ నీరు రోడ్లపై ప్రవహిస్తుండడంతో ప్రజల అవస్థలు






**రాజేంద్రనగర్, ఏప్రిల్ 21(నగరనిజం ప్రతినిధి)**గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ – రాళ్లగూడ రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నాయి. ఒకవైపు రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగుతుండడం.... మరోవైపు డ్రైనేజీ వ్యవస్థ ధ్వంసమై డ్రైనేజీ నీరంతా రోడ్డును ముంచెత్తుతుండడంతో అటు వాహనదారులు, ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రంగారెడ్డి గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ – రాళ్లగూడ మీదుగా షాబాద్ వరకు తలపెట్టిన రోడ్డు విస్తరణ పనులు ఒక అడుగు ముందుకు... రెండు అడుగులు వెనక్కి అన్న చందంగా కొనసాగుతున్నాయి. ప్రధానంగా శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాళ్లగూడ వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ స్థలాలు ఆక్రమణలకు గురి కావడం వల్ల ఇంతకాలం రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగలేదు. శంషాబాద్ – షాబాద్ రోడ్డు విస్తరణకు మూడేళ్ల క్రితం ఆమోదం లభించినప్పటికీ ఆక్రమణల ఫలితంగా రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగుతూ వచ్చాయి. అయితే శంషాబాద్ మున్సిపాలిటీని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ లో విలీనం చేశాక అధికారుల్లో కదలిక వచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలో ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలను తొలగించాలని జీహెచ్ఎంసీఐ కమిషనర్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇటీవల శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ స్థలాలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలను అధికార యంత్రాంగం కూల్చివేసింది. దీంతో కబ్జా రాయుళ్ల చెర నుంచి శంషాబాద్ – రాళ్లగూడ రోడ్డుకు విముక్తి లభించింది. అయితే రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలను కూల్చివేసిన సందర్భంలో పలుచోట్ల డ్రైనేజీ వ్యవస్థ ధ్వంసం అయ్యింది. దీంతో గత కొన్ని రోజులుగా శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాళ్లగూడ ఔటర్ రింగ్ రోడ్డు వరకు పలుచోట్ల డ్రైనేజీ నీరంతా రోడ్లపై ప్రవహిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ దెబ్బ తినడంతో రోడ్డు పక్కన నిర్మించిన పలు కమర్షియల్ భవనాల్లోకి డ్రైనేజీ నీరు వచ్చి చేరుతోంది. అయితే ఆక్రమణలను తొలగించిన అధికారులు.... ధ్వంసమైన డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి సారించక పోతుండడంతో రోడ్లపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీటితో వాహనదారులు, పాదాచారులు అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడంతో డ్రైనేజీ నీరంతా సెల్లార్ల లోకి వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.





### నత్తకు నడక నేర్పుతున్న రోడ్డు విస్తరణ పనులు

శంషాబాద్ – రాళ్ళగూడ రోడ్డులో ఆక్రమణలను తొలగించినప్పటికీ రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగకు పోతుండడంతో దుమ్ము ధూళితో వాహనదారులతో పాటు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ధ్వంసమైన డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా శంషాబాద్ – రాళ్ల గూడ రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తి చేయాలని వాహనదారులతో పాటు స్థానిక ప్రజలు అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎంపిటీసి, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కండి

- సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం లో కార్యకర్తలకు, నాయకులకు మంత్రి దామోదర రాజనర్సింహా పిలుపు
- మహిళా బిల్లు విషయం లో బీజేపీ చేసిన కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి ఏప్రిల్ 21 (నగరనిజం న్యూస్)**సంగారెడ్డి పట్టణం లోని ఓ ప్రైవేట్ హోటల్ లో మంగళవారం సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం జరిగింది. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి తో పాటు జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ , మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు, పఠాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం , పార్టీ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తేనే విజయం సాధిస్తామని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచామని, మున్సిపల్ ఎన్నికల్లో సైతం అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. అయినప్పటికీ జిల్లాలో ఇంకా నాయకుల మధ్య సమన్వయం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాల ను చేపట్టినా, ఆ సందేశాన్ని, స్ఫూర్తి ని ప్రజల్లోకి తీసుకెళ్ళా ల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైనే ఉంటుందన్నారు. కార్యకర్తల కు సముచిత స్థానం ఇవ్వాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటినుండే సన్నద్ధం కావాలి, పార్టీ నాయకుల మధ్య వర్గ పోరు ఉండొద్ద న్నారు. నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు ఉండటం సహజమే.. కానీ వర్గ పోరు వల్ల పార్టీ కి నష్టం జరుగుతుందన్నారు. డెబ్బై వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఇప్పటివరకు కేవలం ఆరోగ్య శాఖ లోనే దాదాపు ఇరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలు ను రైతు బంధు రూపం లో రైతులకు అందించామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని గ్రామగ్రామాన విజయవంతంగా అమలవుతోందన్నారు . నలబై ఆరు లక్షల మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేపట్టామని, దేశం లో ఎక్కడా లేనివిధంగా డిజిటల్ హెల్త్ కార్డ్ లు అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ ఆసుపత్రులలో మరో 50 పడకలు అదనంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సంగారెడ్డి మెడికల్ కళాశాల లో భవిష్యత్తు లో పీజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నరు. సింగూరు ప్రాజెక్టు ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. 200 కోట్లతో సింగూరు ప్రాజెక్టు ను టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకెళ్తోంది అని అన్నారు. మహిళా బిల్లు కు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సెపరేట్ గా బిల్లు పెడితే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. డీలిమిటేషన్ ఉన్నా లేకున్నా మరోసారి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిల్పునిచ్చారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా గెలిచాం, మన బలాబలాలు , లోపాల పై చర్చించుకోవాలి అన్నారు. వచ్చే ఎంపీ టీ సి , జెడ్పీటీసీ ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయం లో చర్చ జరగాలన్నారు. మూడేళ్ల కు పైగా మండలస్థాయి లో పనిచేసిన వారికి, జిల్లా స్థాయి లో పదవులు ఇచ్చి, వారి స్థానం లో మండలం లో కొత్తవారిని నియమించాలని సూచించారు. ప్రభుత్వం ఉన్నది కాబట్టి అభ్యర్థుల ఎంపిక లో పోటీ ఉందని, మన మధ్యే మనకే పోటీ వల్ల పార్టీ కినష్టజరుగుతుందన్నారు. మొన్న పార్లమెంట్ లో జరిగిన పరిణామాల ను, ఎందుకు మహిళా బిల్లు ను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందో , మహిళా బిల్లు విషయం లో బీజేపీ కుట్ర లను సైతం పార్టీ పరంగా చర్చ జరగాలి, ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ మాట్లాడుతూ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 70% మంది సర్పంచ్ లు గా గెలిచారన్నారు. నాయకుల మధ్య సమన్వయం ఉం డాలి, అన్ని నియోజకవర్గాల్లో సమన్వయం తో పని చేయా లని పిలుపునిచ్చారు. దేశం లో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రం లో సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని, సన్న బియ్యం, ఇందిరమ్మ గృహ పథకాల పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం రైతు బంధు ను కొనసాగిస్తుంది అని వివరించారు. రాష్ట్రం లో ప్రతీ ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేసే విప్లవాత్మక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతుంద న్నారు. వచ్చే ఎన్నికల్లో నూ కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని తెలిపారు. నీలం మధు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్రం లో జరిగిన కుల గణ న ఆధారంగా వచ్చే ఎన్నికల్లో అన్ని కులాల కు సమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్పర్సన్ సునీతా పాటిల్, పిసీసి ప్రధాన కార్యదర్శులు తోపాజి అనంత్ కిషన్, చిన్నా ముదిరాజ్, నాయకులు శశికళా యాదవ్ రెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారయణ, కొహీర్, జోగిపేట మున్సిపల్ చైర్మన్ లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 9.వ షెడ్యూల్70% రిజర్వేషన్లు పెట్టాలి

- గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- రాజనాల శ్రీహరి డిమాండ్



**వరంగల్ ఏప్రిల్ 21 (నగరనిజం న్యూస్):**9.వ షెడ్యూల్70% రిజర్వేషన్లు పెట్టాలి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ బీసీ 42% రిజర్వేషన్ను N. D. A. U. P. A వెంటనే అమలు చేయాలి తమిళనాడులో69% అమలు జరిగింది ప్రస్తుతం బీసీ. 42% S. C 18% S.T. 10%=70% 9వ షెడ్లులో 70% రిజర్వేషన్ లో పెట్టాలి అప్పుడే రాష్ట్రపతి ఆమోదం అవుతుంది ఎన్డీఏ యూపీఏలు సహకరించాలి పార్లమెంట్ రాజ్యసభలో బిల్లు పెట్టాలి కామారెడ్డిలో కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ చేసిన ప్రకారం గుణగణగా చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి ఈ విధంగా 56% బిసి 17 శాతం ఎస్సి 10 శాతం ఎస్టీ వసీలు 10 శాతం బీసీ మొట్టమొదట కమిషన్ 1953 వేసినప్పుడు ఒక జాతీయ పార్టీ వ్యతిరేకించింది మండల కమిషన్ 1979లో ఆధారంగా ఓ బి సి అమలు చేశారు 1990లో మండల కమిషన్ సిఫారస్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్లకు 27% రిజర్వేషన్లను ఇచ్చారు సుప్రీంకోర్టు న్యాయమూర్తి 1992లో ఇంద్ర స్వాహి 50% రిజర్వేషన్ దాటదని తీర్పు ఇవ్వడం జరిగింది ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కుల ఘన ప్రకారం 56% బీసీలకు 17% ఎస్సీలకు 10% ఎస్టిలకు 10 శాతం ఓసీలు రిపోర్టు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రాజనాల అన్నారు.

# ఆరు గ్యారంటీలను గాలికొదిలేసిన ప్రభుత్వం

- నిరుద్యోగుల హామీలు నీట మూటలేనా ?
- పెద్ద అంబర్పేట్ మున్సిపల్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ఈదమ్మల బలరాం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 21 ( నగరనిజం ) :** విద్యతో పాటు ఆరు గ్యారంటీలను ప్రభుత్వం గాలికొదిలేసిందని, ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ఈదమ్మల బలరాం ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని, ఉద్యోగాలు, నోటిఫికేషన్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల ముందు ఏఐసీసీ నేతలు రాహుల్, ప్రియాంక గాంధీలను పిలిపించి తమ ప్రభుత్వం వస్తే జాబ్ నోటిఫికేషన్లు వేస్తామని, నిరుద్యోగులకు రూ.4వేల భృతి ఇస్తామని హామి ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన రెండున్నర ఏండ్ల కాలంలో నిరుద్యోగ భృతి చెల్లించిన దాఖలాలు లేవన్నారు. విద్యాశాఖ వల్ల ఆ శాఖకు ఎలాంటి న్యాయం జరగడం లేదని, ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయని, ఉపాధ్యాయులకు కనీసం టాయిలెట్లు కూడా లేవని, సౌకర్యాలు లేక విద్యావ్యవస్థ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం తక్షణమే నిరుద్యోగ భృతి అందజేయాలని, జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కూడా అమలు చేయాలన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. విధ్యార్థులకు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వం మెడలు వచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తామని ఈదమ్మల బలరాం స్పష్టం చేశారు.


# శంషాబాద్‌లో జన గణన శిక్షణా తరగతులు ప్రారంభం

- శంషాబాద్ బాయ్స్ హై స్కూల్ లో
- సిబ్బందికి తొలి రోజు శిక్షణ ఇచ్చిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్యామ్ రావు
- జనగణనలో జాగ్రత్తలు పాటించాలని సూచన



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 21 (నగరనిజం ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో జన గణనకు గ్రేటర్ అధికారులు సిద్ధమవుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధి లోని శంషాబాద్ సర్కిల్ తో పాటు జోన్ వారీగా జన గణన పై సిబ్బందికి తర్ఫీదునిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి జన గణన ను పూర్తిచేసి డీలిమిటేషన్ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా జన గణన చేపట్టాలని ఆయా రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ సర్కిల్ తో పాటు జోన్ వారీగా జన గణన చేపట్టడానికి అధికారులు సమాయత్తమవుతున్నారు. ఈ మేరకు శంషాబాద్ లోని జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ వేదికగా జనగణన చేపట్టే సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు తొలి రోజు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ శ్యామ్ రావు జన గణన చేపట్టబోయే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. జన గణన లో ఏ రకమైన పద్ధతులు అవలంబించాలి, ఏ విధంగా జనగణన నిర్వహించాలి అనే అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. జనగణన ను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లకి ఆస్కారం లేకుండా జాగ్రత్తగా జనగణను చేపట్టాలని శ్యామ్ రావు సిబ్బందికి సూచనలు చేశారు. తొలిరోజు శిక్షణా తరగతులు ముగిసిన నేపథ్యంలో మరో రెండు రోజులపాటు ఈ శిక్షణా తరగతులు కొనసాగుతాయని శ్యామ్ రావు వెల్లడించారు.

# ఈ నెల 23న భగీరథ మహర్షి జయంతి



- ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన జాజుల శ్రీనివాస్ గౌడ్
- రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 23న జరిగే భగీరథ జయంతి ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలని పిలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 21:** శ్రీశ్రీ సగర భగీరథ మహర్షి రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. మంగళవారం హైదరాబాదులోని బిసి భవన్ లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ ఆచారి, ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్వ జీవకోటి ప్రాణాధారమైన గంగాను తన కఠోర తపస్సుతో దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహాత్ముడు శ్రీ భగీరథుడు అని అన్నారు. మహర్షి భగీరథ జయంతిని దేశవ్యాప్తంగానే కాకుండా తెలుగు రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం హర్షనీయమన్నారు. ఈనెల 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న భగీరథ జయంతి ఉత్సవాలలో అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేకంగా బీసీ కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ ఆచారి, ఉప్పరి శేఖర్ , కుల్కచర్ల శ్రీనివాస్, గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ, తెలంగాణ సగర సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, దిండి శేఖర్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగమ అధ్యక్షులు మూడేళ్ల రవి సగర, రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు గుంటి కృష్ణ సగర తదితరులు పాల్గొన్నారు.

# చంపాపేట్‌లో ఫ్లైఓవర్ వివాదం.. ప్రజల ఆందోళనకు ఎమ్మెల్యే మద్దతు



**ఎల్‌బీనగర్, ఏప్రిల్ 21 (నగర నిజం):** చంపాపేట్ డివిజన్ పరిధిలో ప్రతిపాదించిన నూతన ఫ్లైఓవర్ నిర్మాణంపై స్థానికుల ఆందోళన మధ్య ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్పందించారు. ఓవైసీ నుంచి కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం దారి వరకు ఉన్న ప్రధాన రహదారిపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రజల అభ్యంత రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, ఆరు లైన్ల రహదారి విస్తరణ పేరుతో సుమారు 240 కుటుంబాలకు నోటీసులు ఇవ్వడం తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న ఇళ్లు కోల్పోయే పరిస్థితి వస్తోందని, ఇప్పటికే 150 ఫీట్ల ఇన్నర్ రింగ్ రోడ్ ఉన్న నేపథ్యంలో మరింత విస్తరణ అవసరం లేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రాంతంలో ఫ్లైఓవర్ నిర్మాణం అవసరం లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే అవకాశం తక్కువగా ఉందని, ప్రజలకు నష్టం కలిగించే నిర్ణయాలను పునర్విచారణ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు. అదేవిధంగా, ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్న ఇతర ప్రాంతాల్లో ఫ్లైఓవర్‌లను ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE